## మధుర గీతం...

# ఆత్మీయులు

కళ్లలో పెళ్లిపందిరి కనపడసాగే
పల్లకిలోన ఊరేగే ముహూర్తం మదిలో కదలాడే
॥ కళ్లలో ॥
నుదట కళ్యాణ తిలకముతో పసుపుపారాణి పదములతో
పెదవిపై మెదిలే నగవులతో వధువును ఓరగచూస్తుంటే
జీవితాన పూలవాన
॥ కళ్లలో ॥
సన్నాయి చల్లగా మ్రోగి పన్నీట జల్లులేరేగి
మనసైన వరుడు దరిచేరి మెడలోన తాళి కడుతుంటే
జీవితాన పూలవాన
॥ కళ్లలో ॥
వలపు హృదయాలు పులకించి
మధుర స్వప్నాలు ఫలియించి
లోకమే వెన్నెల వెలుగైతే భావమే నందనవనమైతే
జీవితాన పూలవాన
॥ కళ్లలో ॥



దుస్తులపై పడిన
## మరకలు పోవాలంటే...

✓ కాఫీ మరక తడిగా ఉన్నపుడయితే వేడినీటితో కడిగితే పోతుంది. ఎండిపోతే దానిమీద బొరాక్స్ పూసి వేడి నీటితో కడిగితే చాలు.
✓ నూనె మరకలు పడిన వెంటనే వేడినీళ్ళతో సబ్బును ఉపయోగిస్తే మరకపోతుంది.
✓ తుప్పు మరకలయితే నిమ్మకాయరసం, ఉప్పు కలిపి రుద్ది ఎండలో వేయాలి. ఆక్జాలిక్ ఆమ్లాన్ని ఆ మరకపై అద్ది సబ్బుతో కడిగినా పోతుంది.
✓ సిరా కానీ, బాల్‌పాయింట్ మరకలయితే కింద బ్లాటింగ్ పేపరు పెట్టి పైన మిథిలేటెడ్ స్పిరిట్ వాడాలి.
✓ తాంబూలం మరకపడితే నిమ్మరసంకానీ, పెరుగుగానీ వేసి రుద్దాలి.

మహాకవి శ్రీశ్రీ రాసిన ఈపాటని ఘంటసాల, సుశీల పాడారు. చిత్రం పేరు 'ఆత్మీయులు' అన్నపూర్ణా పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 'చదువుకున్న అమ్మాయిలు' చిత్రం నుండి హైదరాబాద్‌లో చిత్ర నిర్మాణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. నవయుగ డిస్ట్రిబ్యూటర్స్ వారు ఈ సంస్థలో భాగస్వాములు కావడంతో సంస్థ చిత్రాల షూటింగ్స్, ఇతర నిర్మాణ కార్యక్రమాల నిమిత్తం సారథీస్టూడియోలో మేజర్ షేర్స్ తీసుకున్నారు. కేవలం అన్నపూర్ణవారి చిత్రాలను దృష్టిలో పెట్టుకుని సారథీస్టూడియోను నడుపుతున్నామనీ, ఏడాదికి దాదాపు లక్షరూపాయలు నష్టం వస్తోందని స్టూడియో మేనేజింగ్ డైరెక్టర్ కాట్రగడ్డ శ్రీనివాసరావు అన్నపూర్ణ పిక్చర్స్ మీటింగ్‌లో చెప్పారు. సారథీస్టూడియోకు ఓ సినిమా చేసిపెట్టడం నైతిక బాధ్యతగా భావించారు దుక్కిపాటి మధుసూదనరావు, అక్కినేని నాగేశ్వరరావు, అలా ప్రారంభమైన చిత్రమే ఆత్మీయులు. అక్కినేని సరసన హీరోయిన్‌గా వాణిశ్రీ తొలిసారిగా నటించిన చిత్రం ఇది. వి.మధుసూదనరావు దర్శకత్వం వహించారు. ఎస్. రాజేశ్వరరావు సంగీత దర్శకుడు.